ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇది తొలి పాట.. ఒక చెలి పాట

**చిత్రం:** కన్యాకుమారి (1977)

**పాడినవారు:** బాలు

**సంగీతం:** బాలు

**గీత రచయిత:**

---

**పల్లవి:**

ఓహో చెలీ.. ఓ ఓ నా చెలీ..

ఇది తొలి పాట.. ఒక చెలి పాట..

వినిపించనా ఈ పూట.. నా పాట

ఇది తొలి పాట.. ఒక చెలి పాట..

వినిపించనా ఈ పూట.. నా పాట

ChimataMusic.com
Patha Patala Parnasala

**చరణం 1:**

ఎదుట నీవు.. ఎదలో నీవు.. ఎదిగి ఒదిగి నాతో ఉంటే

మాటలన్ని పాటలై మధువులొలుకు మమతే పాట!

నీలి నీలి నీ కన్నులలో.. నీడలైన నా కవితలలో

నీ చల్లని చరణాలే నిలుపుకున్న వలపే పాట

పరిమళించు ఆ బంధాలే పరవశించి పాడనా.. పాడనా.. పాడనా

ఓహో చెలీ.. ఓ ఓ నా చెలీ..

ఇది తొలి పాట.. ఒక చెలి పాట..

వినిపించనా ఈ పూట.. నా పాట

**చరణం 2:**

చీకటిలో వాకిట నిలిచి.. దోసిట సిరిమల్లెలు తొలిచి..

నిదుర కాచి నీకై వేచి.. నిలువెల్లా కవితలు చేసి

కదలి కదలి నీవొస్తుంటే.. కడలి పొంగులనిపిస్తుంటే

వెన్నెలనై.. నీలో అలనై.. నీ వెల్లువకే వేచేనే

పొంగి పొరలే ఆ బంధాలే పరవశించి పాడనా.. పాడనా.. పాడనా

ఓహో చెలీ.. ఓ ఓ నా చెలీ..

ఇది తొలి పాట.. ఒక చెలి పాట..

వినిపించనా ఈ పూట.. నా పాట

ChimataMusic.com
Patha Patala Parnasala